


ఆదివిష్ణు

శకుంతల గురించి నాకు తెలిసినంత వరకూ వ్రాస్తాను

మావయ్యకి యిద్దరాడ పిల్లలూ, ఒక మగపిల్ల వాడూను. మావయ్యకీ మాకూ బంధుత్వం నా చిన్న తనంలోనే దూరమయ్యింది. మా రెండు కుటుంబాల మధ్యా పెద్దన్నయ్య పెళ్లిలో తగాదా వచ్చింది. చినికి చినికి గాలివానలా, ఆ తగాదా పెద్దదై ఈ నాడేమో ఆ యింటిమీది కాకి మా యింటిమీద వాలడమే గొప్ప నేరంగా పరిణమించింది.

అనసూయమ్మ మావయ్యగారి పెద్దమ్మాయి. ఆమెకి అన్నయ్యతో పెళ్లి చేద్దామనుకున్నారు మొదట్లో. ఇంజనీరింగు పూర్తిచేసి వచ్చిన అన్నయ్య ఆ పెళ్లి వొద్దన్నాడు. ఆ మాటే నాన్న మావయ్యతో చెప్పేరు. అన్నయ్య మనస్సుని మార్చేందుకు నాన్న ప్రయత్నాలేవీ ఫలించలేదు.

దాంతో నాన్న మీదా ఆయన వ్యక్తిత్వం మీదా మావయ్య విరుచుకుపడ్డారు. 'పిల్లల్ని అదుపులో పెట్టలేని నీ పెద్దరికం తగులంగనా' అని దెప్పి పొడిచేవారు. నాన్న అభిమానం దెబ్బతిన్నది. మావయ్యతో కలహం తప్పనిసరైంది.

ఈ కలహానికి ముఖ్యమైన కారణం అన్నయ్య. అయితే దీన్ని అప్పుడూ యిప్పుడూ గూడా పట్టించుకోలేదు వాడు. అంతన్నుని ఎక్కబో తున్నాడు. పైకి పోయేందుకు చేయూత కావాలి ఆ అవకాశం రేణుక వొదిన వాళ్లవల్ల తప్పకుండా కలుగుతుందనే ఆశ వాడికుంది పైపెచ్చు వొదిన వాళ్ల అన్నయ్య వాడికి ప్రాణమిత్రుడూ సహపాఠీను. వొదినగారి నాన్నగారు 'మినిస్ట్రీ'తో సంబంధమున్న వ్యక్తి ఏవిధంగా చూచినా అన్నయ్యలాటి వాడికి రేణుక వదిన తగిన వధువు.

నిజమే .... తన శ్రేయస్సుకీ, సుఖానికీ తనే మెట్లు వేసుకోవాలి. ఎవరు కాదన్నా ఈ ప్రయత్నాలని విరమించకూడదు. అన్నయ్య చేసింది మంచిపనే!

ఒకనాడు అన్నయ్య మాటని కాదనలేని నాన్న నన్ను చులకన చేశారు. తన సుఖంకోసం అరాటపడిన అన్నయ్య నా మనసుని శాసించి నా సుఖాన్ని దూరం చేశాడు. ఇదెక్కడి న్యాయం ? మా యింట్లో అన్నయ్యకున్న పాటి అధికారం నాకు లేదా ? నాన్నకి అన్నయ్యొక్కటే, నే నొకటేనా ?

శకుంతలతో నాకు పరిచయం కలుగకపోతేనే బావుండేది. కాలేజీ చదువుకోసం బందరు వెళ్లాను. అక్కడే మావయ్యవాళ్లు కాపురం ఉంటున్నారు. మావయ్య రిటైరయ్యారు. భాస్కరం బావ ఆవూళ్లోనే ఉద్యోగం చేస్తున్నాడు. మావయ్య వాళ్లు 'లేనివాళ్లేమీ' కాదు. ఆ వూళ్లో రెండు ఇళ్లూ, చుట్టుపక్కల పొలాలూ ఉన్నాయి

నేను చదువుకునేందుకు వెళ్లేముందు నాన్న హెచ్చరించేరు గూడాను.

'నువ్వు వెళ్ళేది బందరు. ఆ వూళ్లో మనకి గిట్టనివాళ్లు చాలామంది ఉన్నారు. వెనకా ముందూ ఆలోచించిగానీ ఏపనీ చెయ్యకు. చదువు జాగ్రత్త'

తల వూపి వచ్చేశాను.

కాలేజి హాస్టల్లో ఉండి చదువు ప్రారంభించేను. సంవత్సరం ఏ గొడవా లేకుండా జరిగింది. శ్రద్ధగా చదివి అటు తోటి విద్యార్థులతోనూ యిటు క్లాసు లెక్చరర్లతోనూ 'మంచి' అనిపించుకున్నాను.

ఇక్కడే ఒక చిత్రమైన మలుపు తిరగవలసి వొచ్చింది. ఆ ఏడాదే శకుంతల కాలేజీలో చేరింది. ఆపిల్ల కాలేజీలో చేరినట్టు నాకు రెండు నెలల తర్వాతగానీ తెలిసింది కాదు ఒకనాడు సినిమా థియేటర్లో కనుపించి అడిగింది శకుంతల.

"ఎంతకాలమని తప్పించుకు తిరుగుతావ్ బావా!"

తల కొట్టేసినంత సిగ్గనిపించింది. ఏమి మాటాడలేకపోయాను.

శకుంతలను తప్పించుకు తిరగడం నా చేత కావడంలేదు. శకుంతల పని గట్టుకుని పలుకరించేది. తమాషాగా మాటాడేది. ఇంటి విషయాలూ, స్వంత విషయాలూ అడుగుతుండేది. ఆడపిల్ల కున్న పాటి చొరవ నాకు లేదు.

ఒక్కోసారి అనుకునేవాడిని.

"చూడు శకుంతలా! నువ్విలా నాతో మాటాడటం, నన్ను పలుకరించడం ఏమీ బాగోలేదు అవతల మీ నాన్నకీ మా నాన్నకీ బద్ధ విరోధమన్న సంగతి మరచిపోకు."

అని శకుంతలతో గట్టిగా చెప్పేద్దా మనుకునేవాడిని. అందుగ్గూడా నాకు ధైర్యం చాలేది కాదు.

వస్తుథా నాది పిరికి మనస్తత్వం. అందుచేతనే— అడుగడుగునా యింతమంది నాపైన అధికారం చెలాయించేరు. నన్నొక గంగిరెద్దులా తయారు చేశారు.

శకుంతల అనేది—

"ఎప్పుడో ఒకసారి మీ యింటికి స్వయంగా వొచ్చేస్తాను. ఆ అవసరం ఎలాగో కలుగుతుంది. మనం బంధువులం బావా! ఎడమొహం పెడ మొహం పెట్టుకు తిరగవలసిన ఖర్మం మన కేమిటి చెప్పు."

ఏమని చెప్పను?

ఒకసారి అన్నయ్య నాకోసం వచ్చాడు. రోజంతా హాస్టల్లోనే గడిపాడు. ఆ సాయంత్రం మే మిద్దరం బజారు వెడుతూంటే శకుంతల రిక్షామీద కనుపించింది. మమ్మల్ని పిలిచి ఆపింది. అన్నయ్యను పలుకరించి 'కులాసానా బావా!' అని అడిగింది.

అప్పుడు అన్నయ్య మొహంలో కొట్టొచ్చినట్టు కనుపించిన తత్తరపాటు చూచి తీరవలసిందే. బిక్కమొహం పెట్టి తలూపి వొస్తామని చెప్పి నడక వేగం పెంచేడు. అన్నయ్యని అనుసరించేను. దార్లో అన్నయ్య అడిగాడు.

"ఏంరా? ఏమిటీ వరస?"

"శకుంతల మా కాలేజీలో చదువుతోంది. నాకు జూనియర్."

"ఉహూఁ .... అలాగా ... జాగ్రత్త సుమా!"

—హుఁ .... జాగ్రత్త! శకుంతల ఒక ఆడపిల్ల. మావయ్య కూతురు సరదాగా మాటాడే మంచి స్నేహితురాలు. అన్నయ్య కళ్ళకి ఆ అమ్మాయి అంత ప్రమాదకరంగా కనిపించడ మేమిటీ? పైగా— జాగ్రత్త అని హెచ్చరిక గూడానా? నవ్వుకున్నాను.

ఆ తర్వాత ఆ రోజు అన్నయ్య వెళ్ళిపోయాడు వాడు వెళ్ళిన నాలుగు రోజులకి నాన్న దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది దాన్లో మావయ్యకీ తనకీ జరిగిన కలహం గురించీ, మావయ్య వాళ్ళ వంశం గురించీ, చివరికి భాస్కరం బుద్ధులు గురించీ చాలా రాశారు చదివి ఊరుకున్నాను.

రోజులు నెలల్లో పడ్డాయి ఎందుచేతనో శకుంతలతో పరిచయం తుంచుకోవాలనిపించడం లేదు

ఒక ఆదివారం మిట్ట మధ్యాహ్నం శకుంతల మా హాస్టలి కొచ్చింది. కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత—

"ఇప్పుడు నీకో చక్కటి కబురు చెప్తాను. వింటావా బావా?" అన్నది

తలూపాను.

"విన్న తర్వాత నే చెప్పినట్లు చెయ్యాలి. చేస్తానా?"

"చేస్తాను."

"మరి మాటివ్వు."

"అలాగే చెప్పరాదూ."

"ఈనాటి సాయంత్రం నా పుట్టినరోజు పండగ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఒక చిన్న పార్టీ యివ్వదలిచాము కావున తాము బంధుమిత్ర సపరివారంగా విచ్చేసి మమ్మల్ని ఆనందింప ప్రార్థిస్తున్నాము" అన్నది చమత్కారంగా.

శకుంతల హాయిగా, ఆనందంగా పుట్టినరోజు పండగ చేసుకుంటున్నదంటే నాకూ సంతోషమే. కానీ — వాళ్ళింటికి వెళ్ళి ఆ ఆనందంలో పాలు పంచుకునే భాగ్యం నాకు లేదు. అందుకే అన్నాను.

"నా శుభాకాంక్ష లెప్పుడూ ఉంటాయి. కానీ శకుంతలా! మీ యింటికి రాలేను."

శకుంతల తల వంచుకున్నది. నేలను చేత్తో రాస్తూ

"ఎందుకీ పగ బావా! జరిగినదంతా మరిచిపోతే ఎంత బావుంటుందో ఆలోచించు."

" .... .... .... "

"చనువు తీసుకుని ఈమాట అంటున్నాను. నువ్వు మా యింటికి వొస్తే ఆ తర్వాత మీ నాన్న నీ మొహం చూడరనేగా నీ దిగులు. ఆయనకి జవాబు చెప్పలేని అసమర్థుడివా బావా! పోనీలే .... నేను మీ మావయ్యను కూతురివి గాననుకో. ఒక స్నేహితురాలిని. స్నేహానికి విలువ యిచ్చేవాడివైతే మా యింటికి వొస్తావ్. ఇంక నే చెప్పేదేమి లేదు. తర్వాత నీ యిష్టం. వొస్తాను." అనేసి వెళ్ళిపోయింది శకుంతల.

చాలాసేపు ఆలోచించి ఓ నిశ్చయానికి వచ్చాను.

బజారు వెళ్ళాను. శకుంతల కోసం గీతాంజలి కొన్నాను. తర్వాత హాస్టలుకొచ్చి స్నానం గట్రా ముగించి మావయ్య వాళ్ళింటికి వెళ్ళాను.

నన్ను చూడగానే శకుంతల మొహంలో వెయ్యి దీపాలు వెలిగాయి. మిత్రురాళ్ళతో మాట్లాడుతున్నదల్లా మాటలాపి గబగబా లేడి పిల్లలా పరుగెత్తుకుంటూ వచ్చి నా ముందు నిలబడి—

"చాలా సంతోషం బావా! నిజంగా నువ్వెంత మంచివాడవనీ" అన్నది ఆనందంగా.

జాలి కలిగింది. వెర్రిపిల్ల! ఇంత మాత్రానికే ఎంత మురిసిపోతుందో! ఆవెంటనే నాన్నా మావయ్యలమీద కోపమూ కలిగింది.

శకుంతల నా చేతిలోంచి పుస్తకం లాక్కుంటూ "ఇది నా కోసమే తెచ్చావు గదూ!" అన్నది.

తలూపాను.

నన్ను ఆమె అక్కడికి వొచ్చిన వాళ్ళందరికీ పరిచయం చేసింది నిజానికి వాళ్ళలో చాలామంది నాకు మునుపే తెలుసును. నాకు తెలుసునని శకుంతలకీ తెలుసు.

ఆమె హడావిడి చూస్తూంటే నవ్వు పుట్టుకొచ్చింది

—ఆరోజున శకుంతల యింటికి వొచ్చి వాళ్ళలో శోభనాద్రీ, మధుసూధనం యిద్దరూ ఉన్నారు. ఈ కథలో వీళ్ళ అవసరం ఎంతైనా ఉంది కాబట్టి, ఆ యిద్దర్నీ పరిచయం చేయడం భావ్య మనుకుంటాను.

శోభనాద్రి అప్పుడు బి. ఏ. ఫైనలియర్ చదువుతున్నాడు. విద్యార్థి సంఘానికి అతను అధ్యక్షుడు. చక్కటి వక్త. అతను ఆ రోజుల్లోనే చాలా మంచి కథలు రాస్తుండేవాడు. అతని కథల్ని ప్రత్యేకంగా మా కాలేజీవాళ్ళు మెచ్చుకుంటూండేవాళ్ళు. అతనంటే చాలామందికి గౌరవభావ ముండేది అతను మాకు దూరబ్బంధువని నాకు అక్కడే తెలిసింది.

పోతే—మధుసూదనం. అతను సెకండియర్ స్టూడెంటు. స్టూడెంట్సు యూనియన్‌కి సెక్రటరీ. పైలా పచ్చీసుగా తిరిగేవాడు అతను ధనికుల బిడ్డడు. కాలేజీలో జరిగే ప్రతి చిన్న ఫంక్షనుకీ అతను చెయ్యి కలుపుతూండేవాడు. అతను ఉత్సాహముగల యువకుడు. వాళ్ళ నాన్నగారికీ మావయ్యకీ మంచి స్నేహ ముందిట.

వొచ్చిన వాళ్ళలో మేము ముగ్గురమే మగ వాళ్ళం. తతిమా వాళ్ళందరూ ఆడ జనాభా. చెప్పద్దూ—శోభనాద్రీ, మధుసూధనం యిద్దరికీ ఎలాగుందో గాని నాకు మాత్రం అంత మంది ఆడ వాళ్ళని అక్కడ చూడగానే 'దడ' లాంటిది కలిగి యిబ్బంది పెట్టింది.

శకుంతల నన్ను మావయ్య దగ్గరికి తీసుకెళ్ళింది. అక్కడే భాస్కరం గూడా ఉన్నాడు. వాళ్ళిద్దరి ఆత్మీయతా చూడగానే నన్ను నేను నమ్మలేకపోయాను. వాళ్ళ ఆదరణతో కరిగిపోయాను. మా కుటుంబాల మధ్య గల కలహాన్ని పూర్తిగా మరిచిపోయేను. ఇంత చక్కగా మాటాడే వ్యక్తుల్ని మా నాన్నగారే అపార్థం చేసుకున్నారేమో ననిపించింది.

తిరిగి హాస్టలు కొచ్చేస్తూండగా మావయ్య నా రెండు చేతులూ పుచ్చుకుని అన్నారు.

"మనం కావలసిన వాళ్ళమని మరిచిపోకు నాయనా! కనీసం యిక్కడున్నన్నాళ్ళూ మా ఇంటికి వొస్తూ పోతూ ఉండు."

ఆ తర్వాత రోజు నుంచి అదే చేశాను. కాలేజీ అవడంతోనే తప్పనిసరిగా మావయ్య వాళ్ళింటికి వెడుతూండే వాడిని. శకుంతలతో ఖబుర్లు చెప్తుండే వాడిని. శకుంతల అభిప్రాయాలు వింటూ ఉండే వాడిని.

శకుంతలలో చక్కటి సంస్కారం, గుండె నిబ్బరం, ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉన్నాయి. ఏ విషయం మాటాడినా చాల జాగ్రత్త తీసుకుంది. పూర్వాపరాలు ఆలోచించిగానీ ఏదీ మాటాడేది కాదు.

అలాంటి శకుంతలపైన పుకార్లు పుట్టాయి. శోభనాద్రీ, మధుసూధనంలతో ఆమె చనువుగా ఉండటం చాలామందికి యీసు కలిగించింది. ఆపైన నిందలు ప్రచారంలోకి వొచ్చేయి

వింటూన్న నాకే బాధగా ఉండేది శకుంతల మాత్రం ఏమీ పట్టించుకున్నట్టు కనుపించేది కాదు. ఒకనాడు ఈ విషయాలే మా మధ్య కదిలేయి. ఆమె అన్నది·

"పోనీ బావా! కుక్కలు అలాగే మొరుగుతాయి శోభనాద్రీ, మధుసూధనం యిద్దరు గూడా నన్ను అపార్థం చేసుకుంటున్నట్టు కనుపిస్తోంది ఈమధ్య. చెప్పాలి. అబ్బాయిలూ! నాకు నచ్చిన, నేను మెచ్చిన వ్యక్తి ఒక రున్నారు కాబట్టి అలాటి వెర్రి మొర్రి ఆలోచనలు పెట్టుకుని ఆతర్వాత బాధపడిపోతే అది మీ ఖర్మ అని హెచ్చరించాలి" అన్నది శకుంతల సీరియస్‌గా.

ఒక ఆడపిల్ల తన మనసులోని మాట అంత నిర్భయంగా చెప్పగా వినడం అదే మొదటిసారీ, చివరిసారీని. తర్వాత శకుంతలే అన్నది.

"మన నిర్ణయాలపైన మనకి నమ్మక

—40వ పేజీ చూడండి

ముంటుందికదూ బావా !''

ఏమీ చెప్పకుండానే హాస్టలు కొచ్చేశాను.

ఒకరోజున మావయ్య వాళ్లింటికి వెళ్లేసరికి మధుసూధనం చిక్కమొహంతో ఆ యింటినుంచి తిరిగి రావడం చూచేను. పేలవంగా నవ్వేసి వెళ్లి పోయాడు అతను. అతని ఈ ప్రవర్తనకి వెంటనే కారణం తెలిసింది కాదు. ఆ కారణం శకుంతల విడ మరిచి చెప్పడంతో తల దిమ్మెత్తేలా ఆశ్చర్య పోయాను మధుసూధనంతో ఆమె అన్నదిట.

'మనసులో ఒక అభిప్రాయం పెట్టుకుని బయటికి మరో విధంగా ప్రవర్తించడం తన క్కిష్టంలేదనీ, ఇంకా ఆ పద్ధతితోనే సంచరించి నట్టయితే ఈ స్నేహాన్ని తుంచుకోవలసి వస్తుందనీ' చెప్పిందిట.

అతను చిన్నబుచ్చుకున్నాట్ట.

కాసేపు మాటాడి నేను తిరిగి వెళ్లిపోతూం డగా తనన గుండెల్లో దాచుకున్న మాటని పైకి చెప్పింది. ఆమెకు నచ్చిన అదృష్టవంతుణ్ణి నేనే నట. ఆమాట విని ఆనందించిన మాట నిజం..

సరిగ్గా యిక్కడ్నుంచే నా ప్రమేయం లేకుండా చాలా దారుణాలు జరిగాయి. పరీక్షలు ముగిసిన తర్వాత రోజు నాన్న వొచ్చేరు. నా మొహాన ఓ ఉత్తరం గిరాటు వేశారు. చదివాను. అది ఆకాశరామన్న ఉత్తరం. నాకూ శకుంతలకీ గల స్నేహాన్ని హీనంగా ఉదహరిస్తూ వ్రాశారు ఉత్తరం చది వేసి ఆయన కిచ్చాను.

''ఏ జవాబేమిటి ?'' అన్నా డాయన ఉద్రే కంగా.

ఆయన వాలకం చూస్తుంటే భయంవేసింది.

''అన్నీ తెలిసిన నువ్వు యిలా చెయ్యడం ఏమీ బాగోలేదు. అక్కడికీ నిన్ను హెచ్చరిస్తూనే వొచ్చాను. నా కన్ను కప్పటానికి ప్రయత్నిస్తున్నావ్. జాగ్రత్త.'' అన్నారు.

ఆలోజే నా ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ చేశారు. ఎలాగో వీలు చేసుకుని మావయ్య ఇంటికి వెళ్లేను. ఆ వేళకి భాస్కరం వీధి గుమ్మంలో నిల బడి ఉన్నాడు. నన్ను చూడగానే అడిగాడు.

''ఈ గడపలో అడుగు పెట్టేముందు నీ నిర్ణ యము కావాలి చెప్పు. శకుంతల కావాలని నిర్భ యంగా చెప్పగలిగితేనే రా. లేదూ, వెళ్లిపో అంతే గాని ఒక ఆడపిల్ల జీవితంలో ఆటలాడటానికి నీకే అధికారమూ లేదు.''

అదిరి పడ్డాను అతని మాటలకి.

''నువ్వేమీ పసివాడివి కాదు. ఆ విషయం మీనాన్న మరిచిపోయేడు కాబోలు ఈ వీధిలో నిలబడి పెద్ద గోల చేసి మరీ వెళ్లేడు. మాకూ మానాభిమానా లున్నా యనే సంగతి ఆయనకి నువ్వైనా చెపితే సంతోషిస్తాను.''

నా తల దిమ్మెత్తిపోయింది. ఏ నిర్ణయమూ తీసుకోలేని పిరికిపందనై పోయాను నాకు తోచిన జవాబు చెప్పేంతలో నాన్న రిక్షామీద అటు వొచ్చేరు. వీధి చివరని రిక్షా ఆపి నన్ను పిలిచారు. ఇటు ప్రాణసమానమైన శకుంతలా, అటు పెంచి

# ముగ్గురు ప్రేమికులు

21-వ పేజీ తరువాయి

పెద్దచేసిన నాన్న. జీవితంలో ఇటువంటి దౌర్భా గ్యపు స్థితి మరెప్పుడూ రాకూడదు.

''నీకే చెప్తూంట. అక్కడ నీకేం పని. కదు లుతావా, నన్ను రమ్మంటావా ?'' బిగ్గరగా అరి చేరు నాన్న.

గిరుక్కున వెనక్కు తిరిగి నాన్న రిక్షావైపు నడిచాను. నా మొహం ముందే భాస్కరం తలుపు మూసేడు తెలుసు నాకు అప్పటి నా హీన స్థితికి శకుంతల చాల బాధపడి ఉంటుంది. శపించీ ఉంటుంది.

వేసుత్త పిరికి మనిషిని ఏమీ చాతకాని వాడిని. అందరికీ నాపైన అధికారం ఉంది. వాళ్లు చెప్పి నట్టు నడిచే బొమ్మని — కేవలం మరబొమ్మ ని!........

సెలవలన్నీ మా వూళ్లోనే నిస్సారంగా గడి

ఒక హాలీవుడ్ ప్రొడ్యూసర్ స్టూడియోలో అలా నడిచి వెడు తున్నాడు. దారిలో ఒక చిన్న తార కనిపించింది. చాలా రోజు లయింది చూసి! ఈ రోజు రాత్రి మా ఇంట్లో మంచి పార్టీ ఒకటి ఇస్తున్నా; కావలసినంత సంగీ తం, మంచి డాన్సింగ్, ఫల హారం! తప్పకుండ రావాలి!''

''బావుంది ! ఎవరెవరంతో వస్తున్నారు.'' నువ్వూ, నేనూ, ఇంకెవరెవరు?'' అన్నాడు ప్రొడ్యూసర్ గారు.

నాగ్ (నగరి)

చాయి. ఆలోచనలు పిచ్చెత్తించేవి. ఒకోసారి నాపైన నాకే కోపమూ, దుఃఖమూ కలిగేవి. ఎక్కడికైనా పారిపోదా మనుకునేవాడిని. పోనీ— ధైర్యంచేసి మావయ్యవాళ్లింటికెళ్లి .....

ఎన్నో అనుకునేవాడిని. ఏదో చేసేయాలనీ అను కునేవాడిని. ఒక్కటీ జరిగేది కాదు. ఆచరించే వాడినీ కాదు.

రిజల్ట్సు తెలిసాయి; పాసయ్యాను. అయినా సంతోషించలేదు. విశాఖపట్నం ఆనర్సు సీటు కోసం నాన్న ప్రయత్నాలు చేసేడు. సీటు వొచ్చింది. విశాఖ వెళ్లమన్నారు; వెళ్లాను. బుద్ధిగా చదవమన్నారు. అదీ ఆదరించేను

కొత్త చోటు, కొత్త వాతావరణం. సముద్రపు టొడ్డునే యూనివర్సిటీ హాస్టల్సు. మా గదిలోంచి చూస్తే చిత్రమైన హోరుతో గంభీరమైన సముద్రం కనిపిస్తూండేది. క్లాసులో ఉంటే పాఠాలూ, మా రూముకొస్తే సముద్రమూనూ. మరేవిషయాలూ పట్టించుకునేవాడిని కాదు.

ఆరు నెలలు గడిచేయి. ఒకరోజున డాబా గార్డె న్సులో మధుసూధనం కలిశాడు. నవ్వుతూ అతనే పలుకరించేడు కొత్త చోటులో పాత నేస్తం కనిపించి పలుకరించిన తర్వాత నేనూ ఆనందించిన మాట నిజమేను. ఇద్దరం హోటల్ ఊటీలోకి దారితీశాం.

మధుసూధనానికి మెడికల్ కాలేజీలో సీటు దొరికిందిట. కష్టపడి చదువుతున్నాడుట. హోటల్లో అతను చాలా విషయాలు చెప్పేడు. అతి ముఖ్యమైనది శకుంతల పెళ్లి !

శకుంతల శోభనాద్రిని పెళ్లి చేసుకున్నదట. అతను బెజవాడలో ఏదో గుమాస్తా గిరి వెలగ బెడుతున్నాడుట. శోభనాద్రిని పెళ్లి చేసుకుంటుం దని నేనెన్నడూ అనుకోలేదు నా కిది చిత్రంగానే కనిపించింది. అవునూ-- ఈ పెళ్లికి ముఖ్య కారణం నేనన్న విషయం అప్పటికీ యిప్పటికీ ఎప్పటికీ మరిచిపోలేను.

ఇద్దరం కాఫీలు ముగించి బయట పడిన తర్వాత మధుసూధనం అన్నాడు.

''నన్ను క్షమించాలి శకుంతల నన్ను నిర్లక్ష్యం చేసిందన్న కోపంతో నేనే మీ నాన్నగారికి ఆకాశ రామన్న ఉత్తరం రాసేను. ఆతర్వాత ఆ పాడు పనికి చాలా విచారించేను నేను శకుంతలని ప్రేమిం చిన మాట వాస్తవం. ఆమె నన్ను చులకన చేస్తే సహించలేకపోయాను. ఆ ఆవేశంలో పిచ్చిపని చేశాను. మీ పెళ్లి ఆగిపోయింది'' అన్నా డతను బాధగా.

అతనో విషయం మరిచిపోతున్నాడు. కేవలం ఈ ఒక్క ఆకాశరామన్న ఉత్తరంతో మా పెళ్లి ఆగిపోలేదు. నా నరనరాల్లో పనిచేసిన బలహీనతా, పిరికి తనానికి మధుసూధనం గానీ మరే యితర వ్యక్తులుగానీ బాధ్యులు కారుగా. అందుకే అతను చెప్పినదంతా విని నవ్వేశాను.

ఆ మూడేళ్ల చదువులోనూ మళ్లీ నాకు శకుంతల కనిపించలేదు.

ఆనర్సు పూర్తిచేసి యింటి కొస్తూండగా, బెజవాడలో రైలు మారవలసి వొచ్చింది. బాగా రాత్రి పడింది ప్లాటుఫారం మీద లైట్లు మాత్రం చీకటిని చీల్చి చెండాడుతున్నాయి. మావూరి రైలు కదలడానికి మరో అరగంట పైగా వున్నదని తెలుస్తే, టీ తాగటానికి కాంటీన్ వైపు వెళ్లాను.

అదే రాత్రి బెజవాడ ప్లాటుఫాం తాలూకు వెయిటింగ్ రూములో శకుంతలని చూసేను. ఆమె సగానికి సగం చిక్కిపోయి ఉంది. మొహంలో మునుపటి కళా కాంతులు కరువయ్యాయి. నన్ను చూడగానే చివాలున లేచి నిలబడింది

నాతో మాటాడిన కొద్దిసేపూ ఆమె ఆయాస పడుతూనే ఉంది. నాలుగు నెలల క్రితం కొడుకు పుట్టి పోయాడట ఆమె ఆరోగ్యం పూర్తిగా చెడిపోయిందిట. గుండెల్లో దడ, ఆయాసం ఉధృత మవుతున్నాయిట. శోభనాద్రిని ఈ మధ్యనే

పిలూరు బదిలీ చేసారుట. ఆమె పిలూరు రైలు కోసం యెదురు చూస్తుందిట.

శకుంతల పరిస్థితులు తెలుసుకుని జాలిపొందడం మినహా మరేమీ చేయలేక పోయాను. కనీసం నోరు విప్పి ఒక్కమాట కూడా అనలేక పోయాను.

నా రైలు కదిలే వేళకి 'నమస్తే' అని గొణిగాను. ఆమె నవ్వింది బాధగా. వెళ్ళిరమ్మన్నట్టు కళ్ళతో చెప్పింది. తెలుసు.... నేను పట్టి పిరికి వెధవనని శకుంతల భావం. ఆ భావాన్ని మాటల్లో వ్యక్తం చేస్తే నేనెక్కడ బాధపడిపోతానోనని, మాటాడిన కాసేపూ చాలా జాగ్రత్త తీసుకున్నది శకుంతల!

కదిలే రైల్లో నిలబడి దూరమవుతున్న శకుంతల ని చూస్తుండి పోయాను.

* * *

చాలా సంవత్సరాల క్రితం ఇది జరిగింది ఈ మధ్య శకుంతల గురించి గానీ మరే ఇతర స్నేహితుల గురించిగానీ వార్తలు తెలిసినవి గావు. ఈ టెలిగ్రాం రాకపోతే ఇంతకథ కదిలే అవసరం ఉండేది కాదేమో !

"శకుంతల గుంటూరు హాస్పిటల్లో ఉంది. చివర క్షణాలు. వెంటనేరా." శోభనాద్రి

—మా స్టాఫ్ రూమ్‌లోని గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. ఉలిక్కిపడ్డాను. నా చుట్టు పక్కల చూచేను. ఆ రూమ్‌లో నా మినహా మరెవ్వరూ లేరు. తలపైన పంకా విసురుగా తిరుగుతున్నది. ట్యూబ్‌లైటు వెలుగుతోంది.

బయట ఎవరో కదులుతూన్న చప్పుడు విని—

"రాఘవులూ"అని పిలిచాను.

పాపం— నాకోసం ఎంతసేపట్నుంచి బయట నిలబడి ఉన్నాడో యేమో పిలవగానే లోపలికొచ్చి వినయంగా నిలబడ్డాడు మా ప్యూను.

"చాలా వేళయింది కదూ."

"తమరు కూకుండి పోయారని...." చివర్ని నసిగారు.

నవ్వుకున్నాను.

"సైకిలు బైటపెట్టు. అన్నట్టు రేపు నేను క్లాసుకి రాలేను. ఈ సెలవు చీటీ ప్రిన్సిపాల్‌గారి కివ్వు.". అన్నాను, అతని చేతిలో సెలవు చీటీ పెడుతూ.

రాజన్న సైకిలు బైట పెట్టాడు.

నీరసంగా ఉంది. తలనొప్పి వచ్చినట్టు గూడా ఉంది. సిగరెట్టు ముట్టించి బయటకొచ్చేను. సైకిలెక్కి ఇంటిదోవ పట్టాను.

ఇల్లు చేరుకునే వేళకి—, నా కోసం ఎదురు చూస్తో శారద గుమ్మం దగ్గర నిలబడి ఉన్నది. నన్ను చూడగానే అన్నది.

"మీ నాన్నగారు వచ్చేరు. ఇప్పుడే బజారు వెళ్ళారు."

ఇంట్లో కెళ్ళి సోఫాలో కూర్చుండి పోయాను.

"ప్రైవేటు క్లాసేమైనా ఉందేవిటీ, ఇంత ఆలస్యమైంది ?"

"......."

"ఇవాళ మీరదోలా ఉన్నారేమిటి ?"

"ఎలా ఉన్నాను."

"కాలేజిలో ఏమైనా విశేషం జరిగిందా ?"

"అదేంకాదు. ముందు స్నానానికి నీళ్లుతోడు. చిరాగ్గా ఉంది"

శారద దొడ్లోకి వెళ్ళింది.

స్నానం చేసి హాల్లో కూర్చున్న పావు గంటకి అన్నయ్య వచ్చారు. ఆఫీసు పనిమీద వచ్చినట్టు రేపు ఇక్కడే ఉండిపోతున్నట్టు చెప్పాడు. భోజనాలు ముగిసిన తరువాత, డాబామీద పక్కలు వేసుకున్నాం. నేనే అన్నాను—

"రేపు గుంటూరు వెడుతున్నాను."

"ఏమిటో రాచకార్యం ?"

"శకుంతలకి సీరియస్‌గా ఉందిట."

ఈ మాట వినగానే అన్నయ్య దిగ్గున లేచి కూర్చున్నాడు. వెంటనే ఏమీ మాటాడలేక పోయాడు. సిగరట్టు ముట్టించి పొగ వదులుతూ ఆకెక్కడో చూస్తూ అన్నాడు—

"నువ్వింకా ఆ పిల్లని మరిచి పోలేదన్నమాట."

"లేదు."

"ఇన్నాళ్ళు మేమే పొరపాటు పడ్డామన్న మాట."

"........."

"నాన్న ఇంకా బ్రతికే ఉన్నారు. ఆయన చాలా అభిమానస్థులు"

"తెలుసు నాకు. అర్థంలేని అభిమానాలు ఎంత పనిచేస్తాయో బాగా తెలుసు."

"నువ్వు చాలా పెద్దవాడి వయ్యావ్."

నవ్వాను. నన్నింకా కుర్రకుంకగా భావించే మా పెద్దవాళ్ల నేమనాలో నాకు అర్థం కాలేదు.

"గుంటూరు వెళ్ళక తప్పదంటావ్ ?"

"అనేగా మరి."

"దట్సాల్‌రైట్. పెద్దవాళ్ల మాటమీద మరీ గౌరవం లేనివాళ్లకి చెప్పినా నిష్ప్రయోజనం."

"వద్దు. ఇంకా మీ పెద్దరికం నా నెత్తిన రుద్ది నన్ను చవటని చెయ్యకండి. జరిగినది చాలు."

"నీ మాటలేం బాగోలేదు."

"ఈ విషయంలో నన్ను ఆట్టే వాగించక వద్దు, పరేనా" అన్నాను రోషంగా.

అంతే. మా ఇద్దరిమధ్యా నిశ్శబ్దం అలుముకుంది. ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదుగాని వళ్ళు మరిచి నిద్రపోయాను. ఉదయంలేచి చూస్తే అన్నయ్యలేడు శారద చెప్పింది— అతను తెల్లవారు జామునే వెళ్ళిపోయాట్ట.

ప్రయాణానికి సిద్ధమవుతుండగా నన్ను శారద అడిగింది.

"మీరు గుంటూరు వెడుతున్నట్టు నిన్న నాకెందుకు చెప్పలేదు ?"

"ఇప్పుడూ చెప్పవలసిన అవసరం లేకుండానే అన్ని విషయాలూ తెలిసాయన్నమాట. చూడు శారదా ! మా నాన్న గురించి గానీ అన్నయ్య గురించి గానీ నీకేమి తెలీయు. ఆత్మసాక్షిగా చెప్తున్నాను నీకెప్పుడూ ద్రోహం చెయ్యను, చెయ్యలేను. చెప్పుడు మాటలు విని మనసు పాడుచేసుకోవద్దు వస్తాను మరి." అని చెప్పి ఇల్లు దాటాను.

గుంటూరు ఉదయం పదిగంటలకు చేరుకున్నాను. ఆ వేళకి హాస్పిటలు గేటు మూసిఉంది. ఏమి చెయ్యాలో తోచక అక్కడే పచార్లు చెయ్యడం మొదలుపెట్టాను.



కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులుగారి

"మేల్ మాయిల్ మందు



నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించి సంగ్రహించే విర్పడు విసుగు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి


వివరములకు

సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు

5/22, మేల్ మాయిల్, (P. O.) N. A. Dt.



చార్మిస్ మీ ముఖవర్చస్సును మనోహరముగా చేస్తుంది



ఉత్సాహవంతులుకండి...

లాలిత్యం పొందండి...

రోజంతా

శోభచేకూర్చుకోండి!

తల్లిని, పెదదేర్చే చార్మిస్ మీకు రోజంతా శోభచేకూర్చుటలో సహాయపడుతుంది. చార్మిస్‌యొక్క ఆనందప్రదమైన వాసన మిమ్మల్ని పెదదేర్చుటలో యింద్రజాలములా పనిచేస్తుంది—మిమ్మల్ని ఉత్సాహవంతులను చేస్తుంది...మిమ్మల్ని అందముగా మనోహరముగా కనపడేలా చేయుటలో సహకరిస్తుంది.

చార్మిస్

టాల్కమ్ పౌడర్ ఆనందప్రదమైన వాసన కలిగి వున్నది

CHTP.G.11.TEL


# ముగ్గురు ప్రేమికులు

"బావా!"

వెనక్కి తిరిగి చూశాను.

భాస్కరం కళ్లనిండా నీళ్లు నిలుపుకుని నిలబడి ఉన్నాడు. గబగబా నా దగ్గర కొచ్చేడు. గాద్గదికంగా అన్నాడు.

"వస్తావనుకోలేదు; వచ్చావ్. శకుంతల చావూ బ్రతుకుల మధ్య ఉంది. దేవుడు మేలుచేస్తే శకుంతల దక్కుతుంది. గంటక్రితం ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లారు. నేను శోభనాద్రి కోసం వెదకటానికి వెళ్లాను. అతను పారిపోయాడు!"

"అదేమిటి?" ఆశ్చర్యపోతూ అడిగాను.

"అతను శకుంతలని అమితంగా ప్రేమించిన మాట నిజం. ఆమె నీస్థితిలో చూస్తూ నిలబడ గల గుండె నిబ్బరం అతనికిలేదు. రాత్రినుంచి పిచ్చాడిలా ఏదో మాట్లాడటం మొదలు పెట్టేడు. తెల్లవారుతూనే మా కెవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడు."

"పాపం."

"రా.... లోపలికెడదాం."

అతను గేటుదగ్గరున్న వాడితో ఏదో చెప్పి నన్ను వెంటబెట్టుకుని లోపలికి తీసుకెళ్లాడు. ఇద్దరం ఆపరేషన్ థియేటరు చేరుకున్నాం.

ఆ గది బయట వరండాలో మామయ్య ఆందోళనగా తిరుగుతున్నారు. నన్ను చూడగానే గట్టిగా ఏడవాలనుకున్నారు గానీ అతి ప్రయత్నంమీద వచ్చే ఏడుపుని దిగమింగుకున్నారు.

"ఈ సమయంలో మనమంతా ధైర్యంగా ఉండాలి. మంచి వాళ్లకి దేవుడెప్పుడూ సాయపడతాడు" అన్నాను.

ఎవ్వరూ మాట్లాడలేదు. నిమిషాలు లెక్కపెడుతూ కూర్చున్నాం. పేరు పేరునా దేవుళ్లందర్నీ వేడుకోవడం ప్రారంభించాను.

మరో పావుగంటకి ఆపరేషన్ థియేటర్ నుంచి డాక్టరు బయటి కొచ్చాడు అతన్ని చూస్తూ గతుక్కుమన్నాను.

**అతను మధుసూధనం !**

**అందరం ఒక్కసారిగా శకుంతల క్షేమం గురించి అడిగేము.**

"దేవుడు నా ప్రయత్నాలని జయప్రదం చేశాడు" అన్నాడు మధుసూధనం.

ఇంతకంటె వేరే కావలసిందేముంది ?

మధుసూధనం నా దగ్గరకొచ్చాడు. నా భుజం తట్టాడు.

"శకుంతల నీ గురించి చాలామాట్లు అడిగింది" అన్నాడు.

నన్ను వరండా చివరకు తీసుకెళ్లాడు. సిగరెట్టు ముట్టించుకుని పొగవదలుతూ—

"ఆమె నన్ను నిర్లక్ష్యం చేసేది. నా ప్రతి మాటనీ తోసిపారేసేది. ఇప్పుడు ఆమెకు ప్రాణం పోశాను. ఈనాటికైనా ఆమె నా ప్రయోజకత్వాన్ని గుర్తిస్తే, అదేచాలు." అన్నాడు ఆనందంగా.

**అతని మాట విన్నతర్వాత ఎందుకో నవ్వాలనిపించింది. నవ్వేశాను. చిత్తరపోయి నా వంక చూసేడు డాక్టరు మధుసూదనం !** ★